# University Level - NSS Advisory Committee Meeting

తేది: 17.12.2019

ద్రావిడ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతో పాటు సమాజ సేవ పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అనుబంధం లేకుంటే విద్యార్థులకు దేవ సమగ్రమైన అభివృద్ధి పట్ల అవగాహన కలగదని అన్నారు.

ఈ సభలో జాతీయ సేవా పథకం ప్రాంతీయ సంచాలకులు (రీజనల్ డైరెక్టర్ హైదరాబాద్) శ్రీ రామకృష్ణ గారు ప్రసంగిస్తూ... విద్యార్థులకు క్రమశిక్షణ, లక్ష్యశుద్ధి ఉన్నప్పుడే వారిలో నాయకత్వం పట్ల ఒక సమగ్రమైన అవగాహన కల్పించవచ్చని, అలాగే వారిలోని సృజనాత్మకతను వెలికి తీయవచ్చని అన్నారు.

రాష్ట్ర జాతీయ సేవా పథకం అధికారి  డా.రమేష్‌రెడ్డి గారు మాట్లాడుతూ... ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ తప్పకుండా స్పెషల్ ప్రోగ్రామ్ కింద ఏడు రోజుల పాటు గ్రామాల్లో వివిద కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ద్రావిడ విశ్వవిద్యాలయం కులసచివులు ఆచార్య అనురాధ గారు మాట్లాడుతూ... జాతీయ సేవా పథకం విద్యార్థులు సేవా దృక్పథాన్నే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని కూడా కల్పిస్తోందని, కాబట్టి విద్యార్థులు అందరూ ఇందులో చురుగ్గా పాల్గొనాలని కోరారు.

ద్రావిడ విశ్వవిద్యాలయం జాతీయ సేవా దృక్పథం, సమన్వయక అధికారి (కోఆర్డినేటర్) డా.ఎస్.చిన్నరెడ్డయ్య గారు మాట్లాడుతూ... కుప్పం ప్రాంతంలోని ఆరు గ్రామాలను ఇప్పటికే ఎంపిక చేశామని ఆయా గ్రామాల్లో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం రీజినల్ అసిస్టెంట్ యూత్ ఆఫీసర్ కెసి రెడ్డి, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పద్మనాభం, వర్శిటీ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.గోపాల్, డా.కేశవమూర్తి, డా.పళని, డా.శ్రీప్రియ, డా.మెర్సీజ్యోతి, విద్యార్థినీ విద్యార్థులుపాల్గొన్నారు.

అంతకుముందు ద్రావిడ విశ్వవిద్యాలయం, జాతీయ సేవా పథకం సాంవత్సరికప్రణాళిక, పద్దులను సంబంధించి యూనివర్శిటీ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది.






DRAVIDIAN UNIVERSITY
NSS
NATIONAL SERVICE SCHEME
OUR MOTTO : NOT ME BUT YOU